దీక్షా దివస్‌కు తరలిరావాలి

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

మాట్లాడుతున్న దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్28: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించడానికి కీలక మలుపు దీక్షా దివస్ అని పేర్కొన్నారు. ఈ దీక్షా దివస్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధూకర్ పాల్గొనున్నారని తెలిపారు. ప్రజలు, మహిళలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విజయవంతం చేయాలి

సుల్తానాబాద్ రూరల్,నవంబర్ 28: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం దీక్ష ప్రారంభించిన నవంబర్ 29న చేపట్టే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు. గురువారం ఆయన మాట్లాడారు. పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ ప్రారంభమవుతుందని తెలిపారు.

కమాన్‌పూర్, నవంబర్ 28 : పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ కోరారు. దీక్షా దివస్‌కు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

జెన్‌కోలో బదిలీలు లేక ఆందోళనలో ఇంజినీర్లు

బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న ఇంజినీర్లు

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 28: తెలంగాణ విద్యుత్ థర్మల్ స్టేషన్ జెన్‌కోలో యాజమాన్యం బదిలీలను పెండింగ్‌లో పెట్టడంపై ఇంజినీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా జరగాల్సిన బదిలీలను క్లిష్టతరం చేసి ఏళ్లు గడుస్తున్నా చేపట్టకపోవడంతో రామగుండం బీ థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉన్న అతి తక్కువ మంది ఇంజినీర్లు పనిభారాన్ని మోస్తూ వస్తున్నారు. బదిలీల అంశంపై ఇంజినీర్లు పలు సందర్భాల్లో యాజమాన్యానికి విన్నవించినా ఎలాంటి ఉలుకూ పలుకు లేకపోవడంతో గురువారం రామగుండంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రం సూపరింటెండెంట్‌కు రామగుండం బ్రాంచీ తెలంగాణ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బదిలీలపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎలక్ట్రికల్ డీఈ దాసరి శంకరయ్య, డీఈ కే శ్రీనివాసరావు, ఏఈలు అనిల్‌కుమార్, రాజశేఖర్ ఉన్నారు.

88మంది హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 28: రామగుండం పోలీసు కమిషనరేట్‌లో పనిచేస్తున్న 88మంది హెడ్ కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ కాళేశ్వరం జోన్ ఇన్‌చార్జి డీఐజీ, రామగుండం సీపీ శ్రీనివాసులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 317 జీవో ప్రకారం రెండేళ్ల క్రితం హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందిన కానిస్టేబుళ్లను జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు పోస్టింగ్ ఇచ్చారు. వీరిలో రెండేళ్ల నుంచి డిప్యూటేషన్‌లో రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో టాస్క్ ఫోర్స్, వుమెన్ పీఎస్, ట్రాఫిక్ పోలీస్టేషన్‌లలో పనిచేస్తున్నారు. తిరిగి వారు ఆయా జిల్లా కేంద్రంకు డిసెంబర్1లోగా రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

బ్లాక్ స్పాట్‌ల సందర్శన

రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, హెచ్‌కేఆర్ ఇన్‌చార్జి రామకృష్ణ గోదావరిఖని మున్సిపల్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, రాజీవ్ రహదారిలో రోడ్డు ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్‌లను సందర్శించారు. ప్రమాదాల నివారణపై రాజీవ్ రహదారిపై లైటింగ్, స్టాపర్లు, సైన్‌బోర్డులను సరిచేశారు.

జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి

- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కోల్‌సిటీ : నివాళులర్పిస్తున్న కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు

కోల్‌సిటీ, నవంబర్ 28ః దళిత, బహుజన, మహిళ లఅభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా గురువారం గోదావరిఖనిలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు పరితపించడంతో పాటు అణగారిన కులాలకు విద్యను అందించేందుకు పూలే విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్ బాదె అంజలి దేవి, నాయకులు నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, సదానందం, సట్టు శ్రీనివాస్, కృష్ణ, అర్శనపల్లి శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 28: మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్ ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలో నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాపుర బోయిన భాస్కర్, గాజుల ప్రసాద్, తిరుపతి, దేవ శ్రీనివాస్, దామెర శ్రీను, సాకిత్, మగ్బూల్ ఉన్నారు.

కమాన్‌పూర్, నవంబర్ 28 :మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మండల అధ్యక్షుడు పొన్నం నవీన్‌కుమార్, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంబటి కనుకయ్య, దాసరి రామస్వామి, జంగపల్లి శ్రీనివాస్, మల్లారపు అరుణ్‌కుమార్, గంట శ్రీనివాస్, భూపెల్లి మల్లేశ్, కుక్క రవీందర్, పులిపాక దేవేందర్, గట్టు సతీశ్ గౌడ్, జంగపల్లి లక్ష్మణ్, సుంచు శ్రీనివాస్, భూంపెల్లి ఓదెలు, మాదాసు భీమయ్య, రాణవేన లక్ష్మీనారాయణ, చదువు వెంకట్‌రెడ్డి, కూనమల్ల రాజ నర్సు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, నవంబర్28: అమర్‌నగర్ చౌరస్తాలోని పూలే విగ్రహానికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు గోపగాని సారయ్యగౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీసీ సంఘం నాయకులు శ్రీమాన్నారయణ, యాదవ సంఘం నాయకులు పోసాని శ్రీనివాస్ యాదవ్, నాయకులు దొడ్డుపల్లి జగదీశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, రమేశ్ పాల్గొన్నారు.

మంథని, నవంబర్ 28: మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, పెగడ శ్రీనివాస్, మిర్యాల ప్రసాద్‌రావు, ఆసీఫ్,ఎరుకల రవి పాల్గొన్నారు.

స్ట్రక్చర్ సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయం

స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, కమిటీ సభ్యులు

గోదావరిఖని, నవంబర్ 28: సుదీర్ఘకాలంగా తర్వాత కొత్తగూడెంలో గురువారం జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యానికి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మధ్య జరిగిన అంశాల మీద ఏకాభిప్రాయం కుదిరింది. ముందుగా కార్మిక సమస్యలను ఎజెండా రూపంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యానికి అందించింది. తదనంతరం కుదిరిన ఏకాభిప్రాయంలో మైనింగ్ స్టాఫ్ సూపర్‌వైజర్స్, ట్రేడ్స్‌మెన్ ఈపీ ఆపరేటర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి సూటబుల్ ఎంప్లాయిమెంట్‌పై చర్చించారు. మైనింగ్ టెక్నికల్ సూపర్‌వైజర్లు మెడికల్ అన్‌ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయిస్‌మెంట్ కల్పించేందుకు అంగీకారం కుదిరింది. ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్లకు చైర్మన్‌తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. వేజ్‌బోర్డులో లేని 11 రకాల అలవెన్సుల పెంపునకు అంగీకరించారు. కొత్త ఇన్సెంటివ్‌కు కమిటీ వేసి పరిష్కరించడానికి అంగీకారం. మారుపేర్లు, విజిలెన్స్ కేసులు, పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చేనెలలో సీఎండీతో సమావేశంలో చర్చించి పరిష్కారానికి అంగీకరించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు మిర్యాల రంగయ్య, కే సారయ్య, కరే వీరభద్రయ్య, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వంగ వెంకట్, రామ్‌గోపాల్, అక్బర్ అలీ ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 28: యాజమాన్యం కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయాలని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధుల బృందం యాజమాన్యానికి విన్నవించింది. గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం బండి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు సంఘం పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది. సమావేశంలో ఎస్‌వోటు జీఎం రాముడు, డీజీఎం(ప) అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ్, కార్మిక సంఘాల ప్రతినిధులు రవీందర్, శ్యాంసన్, ఎల్. ప్రకాష్, బీ అన్నారావు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

ముత్తారం, నవంబర్ 28: సీతంపేటలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ గురువారం విచారణ జరిపారు. సీతంపేట మాజీ సర్పంచ్ పులిపాక నగేశ్ తనను కులం పేరుతో దూషించాడని, గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు నాలుగు రోజుల క్రితం ముత్తారం ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ జీనరేశ్ కేసు నమోదు చేయగా, గోదావరిఖని ఏసీపీ గ్రామానికి వెళ్లి సాక్షులను విచారించారు.

గోదావరికి మహా హారతి

గోదావరికి హారతి ఇస్తున్న నిర్వాహకులు, భక్తులు

కోల్‌సిటీ, నవంబర్ 28: గోదావరిఖని శివారు గోదావరికి బుధవారం రాత్రి మహా హారతి ఇచ్చారు. వేద పండితులు గోదావరికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, దూప, ఏక హారతి ఇచ్చారు. ఉత్సవ సమితి రాష్ట్ర కో-కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాహారతికి ఆహ్వాన సమితి అధ్యక్షుడు డాక్టర్ క్యాస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లక్ష్మీవాణి, డెంటిస్ట్ రమ్య చిరంజీవులు, వీహెచ్‌పీ నాయకులు ఈసంపల్లి వెంకన్న, కృష్ణ మూర్తి, ఉత్సవ సమితి నాయకులు సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, మంజుల, వీరేశం, ఆంజనేయులు, రమేశ్, శైలజ, రజిత, కృష్ణప్రియ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ

ముత్తారం, నవంబర్ 28: దర్యాపూర్ మోడల్ స్కూల్‌ను మండల స్పెషల్ ఆఫీసర్, డీఆర్డీవో రవీందర్ గురువారం తనిఖీ చేశారు. భోజనం, బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ సంతోష్ తదితరులు ఉన్నారు.

రామగుండంలో ఎయిర్ పోర్టు కోసం వినతి

గోదావరిఖని, నవంబర్ 28: రామగుండంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం వినతిపత్రం అందజేశారు. ఎయిర్ పోర్టు ఏర్పాటు ద్వారా ఈ పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

బసంత్‌నగర్‌లోనే ఏర్పాటు చేయాలి

పాలకుర్తి, నవంబర్28: కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన విమానాశ్రయాన్ని బసంత్‌నగర్‌లోనే నిర్మించాలని పలువురు గ్రామస్తులు తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బసంత్‌నగర్‌లోనే విమానాశ్రయ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, కేంద్రానికి నివేదిక ఇచ్చిందన్నారు. భూ సర్వేతోపాటు, వాయుతీవ్రత, మట్టినమూనాలు సైతం సేకరించిందని వివరించారు. కేవలం సమీపంలో హై టెన్షన్ వైర్లు ఉన్నాయన్న కారణంగా కేంద్రప్రభుత్వం విమానాశ్రయం ఏర్పాటును వాయిదా వేసిందని పేర్కొన్నారు. బసంత్‌నగర్‌లో ఉన్న విమానాశ్రయాన్ని విస్తరించి, నూతనంగా ప్రతిపాదిస్తున్న విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ బాలసాని వెంకట్, ఎన్. శ్యాంకుమార్, కే అశోక్, బీ నరేశ్, కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

పెద్దపల్లి, నవంబర్28: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి పేర్కొన్నారు. పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994పై కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గురువారం గర్భస్థ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 10వేలు జరిమానా తప్పదని హెచ్చరించారు. మూడు నెలల్లో జిల్లాలోని 18 స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి 67 ఫారం ఎఫ్‌లను ఆడిట్ చేశామని తెలిపారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ కొండా శ్రీధర్, ఐఆర్‌సీఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రవీందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పీవోఎంహెచ్ఎన్ డాక్టర్ బీ వాణిశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల

ఓదెల, నవంబర్ 28: డిసెంబర్ ఒకటో తేదీనహైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన పోస్టర్‌ను కొలనూర్‌లో గురువారం విడుదల చేశారు. సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని డివిజన్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య, మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య, గొర్రె కరుణం, జితేందర్, ఎర్ర రాజయ్య, ఏనమల్ల రాజయ్య, భూమయ్య, రవీందర్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ధర్మారం,నవంబర్ 28: దొంగతుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఇన్చార్జి మల్లన్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యురాలు స్నేహలత మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్‌తో కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యుడు సురేశ్,భరోసా కో ఆర్డినేటర్ అశ్రీత సపోటర్ అనూష, పాఠశాల హెడ్ మాస్టర్ వేణు గోపాల్ రెడ్డి , ఇన్చార్జి హెడ్ మాస్టర్ శ్రీలత ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ధర్మారం,నవంబర్ 28: ప్రతి విషయంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఉమాదేవి సూచించారు. ధర్మారం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీపీఎస్ సోషల్ వర్కర్ నిర్మల, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కల్పన, ఎస్‌వో విజయ లక్ష్మి పాల్గొన్నారు.

తహసీల్ భవన నిర్మాణానికి నిధులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్28: కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ దవాఖాన వైద్యుల నివాస గృహంలో తహసీల్దార్ కార్యాలయం కొనసాగుతున్నది.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ధర్మారం, నవంబర్ 28: మల్లాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌చార్జి ఏవో బీ ప్రమోద్ కుమార్ గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేంద్రం నిర్వాహకులకు వివరించారు.

మందుబాబులపై కొరడా

పెద్దపల్లి కమాన్, నవంబర్ 27 : మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రతి నిత్యం జిల్లా కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. మందుబాబులను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 14 మందిని గురువారం పెద్దపల్లి సబ్‌కోర్టులో హాజరుపరిచారు.కేసు విచారణ చేసిన జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల 11 మందికి రూ. 11,400 జరిమానా విధించారు. సుల్తానాబాద్ మండలం కనుకుల చెందిన ఈరెల్లి సతీశ్‌కు మూడు రోజులు, మంచిర్యాల జిల్లా గుడిపేటకు చెందిన మొగుళ్ల సంతోష్‌కు రెండు రోజులు, పెద్దపల్లి పట్టణానికి చెందిన ఎలుకపల్లి సతీశ్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

పెద్దపల్లి టౌన్, నవంబర్28: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఏబీవీపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ ఆరోపించారు. గురువారం పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో 51 మంది గురుకులాల విద్యార్థులు మృత్యువాత పడ్డారని మండిపడ్డారు. గురుకులాల్లో కనీస వసతులు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖలకు మంత్రులు ఉంటే విద్యా శాఖకు మాత్రం మంత్రి లేడని ఏద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, జోనల్ ఇన్‌చార్జి దినేశ్, నాయకులు అర విందు, శివకుమార్, మణికంఠ, ఉదయ్, కిరణ్, శివనాథ్ ఉన్నారు.

మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

రామగిరి, నవంబర్ 28: బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారి కోసం గుర్తించిన హోదాలో పని చేస్తూ పదోన్నతులు పొందేందుకు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 ఎస్ఓటు జీఎం రఘుపతి అన్నారు. ఓసీపీ-2 గనిలో బదిలీ వర్కర్లుగా పని చేస్తున్న వారికి సర్వేస్‌లో ఉన్న 16 రకాల పోస్టుల గురించి వివరించారు. ఈ కౌన్సెలింగ్‌కు మొత్తం 10 మంది మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.

సభాస్థలి శుభ్రంగా ఉండాలి

పెద్దపల్లి, నవంబర్28: సీఎం సభా ప్రాంగణం పూర్తి స్థాయిలో శుభ్రంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగంపల్లి సబ్ స్టేషన్ సమీపంలో సభా ప్రాంగణ ఏర్పాట్లను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. ఇక్కడ ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, డీపీవో వీరబుచ్చయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు...

వచ్చే నెల 4న జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. గురువారం సభాస్థలిని ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా రూట్ మ్యాప్ రూపొందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఇక్కడ పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నాయకులు పెగడ రమేశ్ యాదవ్, గుజ్జుల కుమార్, కే రవి కుమార్, సతీష్, బీ లింగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల వన భోజనాలు

మంథని, నవంబర్ 28: స్థానిక ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు గురువారం వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సమేతంగా వనభోజనాలకు హాజరయ్యారు. సాంస్కృతి కార్యక్రమాలు ఉత్సాహంగా గడిపారు. పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు

జ్యోతినగర్, నవంబర్ 28: ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో గురువారం గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో మండల స్థాయిలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరిగాయి.ఈ పోటీలకు ఎన్టీపీసీలోని వివిధ పాఠశాలల నుంచి 50మంది విద్యార్థులు పాల్గొన్నారు. భగవద్గీత శ్లోకాలను పఠించారు. విజేతలుగా జశ్వంత్, నిక్షిప్త, మేఘన, వివేశ్, అక్షర, నితిక్,ఆధ్య, పూనం, మనస్విని నిలిచారు. విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ అధ్యక్షతన జరిగిన పోటీల్లో గీతా ప్రచార సమితి తరపున వేపూరి రాములుగౌడ్, సత్యనారాయణ, లక్ష్మణ్, స్వామి విజేతలకు షీల్డులు, భగవద్గీత కంఠస్థ పుస్తకాలు అందజేశారు.

30 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్28: కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో సెర్ప్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. 2023-24లో రూ.147.98లక్షలు, 2024-25 లో ఇప్పటి వరకు రూ. 50.38లక్షలు మార్కెట్ కమిటీ ద్వారా వసూలు చేసినట్లు తెలిపారు.

పోటీతత్వం పెరగాలి

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 28 : ఉద్యోగుల్లో పోటీ తత్వం పెరగాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో అత్యధిక ట్రిప్పులు సాధించిన షావల్, డంపర్ ఆపరేటర్లకు గురువారం నగదు ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఎస్‌వోటు జీఎం రాముడు, రక్షణాధికారి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో గడ్డి ట్రాక్టర్ దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్28: గంగారం పరిధిలోని ఊషన్నపల